క్లుప్తంగా

నేడు వైఎస్ భారతిరెడ్డి, సమతారెడ్డిల ప్రచారం

సింహాద్రిపురం : మండలంలోని రావులకొలను గ్రామంలో నేడు (బుధవారం) ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతిరెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సతీమణి సమతారెడ్డిలు వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకుడు గండ్లూరి వీరశివారెడ్డితో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అన్నదానం

లింగాల : వేముల ఎంపీడీఓ విజయరాఘవ రెడ్డి మంగళవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా పులివెందులలోని వృద్ధుల ఆశ్రమం, లింగాల మండలంలోని లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం, లింగాలలోని దీనబంధు ఆశ్రమంలో వృద్ధులకు, దివ్యాంగులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

నీ మేనిఫెస్టోను ఎవరూ నమ్మరు బాబూ



ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి

లింగాల : టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఉమ్మడి మేనిఫెస్టోను మంగళవారం విడుదల చేశారు. లింగాల మండల కేంద్రంలోని ఎగువలింగాల గ్రామంలో మంగళవారం ఇంటింటా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలు ఎవరూ నమ్మరని అన్నారు. అనంతరం వైఎస్ అభిషేక్‌రెడ్డి ఆయన ఇంటింటా తిరుగుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి ఎమ్మెల్యే అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. మండల కన్వీనర్ పివి సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జిల్లా ఎస్సీసెల్ కన్వీనర్ శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి,జిల్లా యూత్‌వింగ్ సెక్రటరీ శివకుమార్‌రెడ్డి, మండల యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, చిన్నకుడాల సింగిల్‌విండో అధ్యక్షులు శ్రీనివాసులరెడ్డి, నాయకులు లోకేశ్వర్‌రెడ్డి, రామిరెడ్డి, తిరుపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అనిల్‌కుమార్, చెన్నా రెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

తొండూరు..

అభివృద్ధి జోరు

- విద్యారంగానికి దాదాపు రూ.60కోట్లతో పెద్దపీట
- కళకళలాడుతున్న చెరువులు, కుంటలు
- సచివాలయాల ద్వారా గ్రామ స్వరాజ్యం
- పంటపొలాలకు వెళ్లేందుకు మట్టిరోడ్లు
- ఆలయాలకు కొత్త శోభ



మహాత్మాజ్యోతిబా పూలే గురుకుల పాఠశాల ముఖద్వారం



మహాత్మాజ్యోతిబా పూలే పాఠశాల భవనం

తొండూరు : తొండూరు మండలంలో 2019 నుంచి 2024 వరకు ఈ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి. కోవిడ్ వచ్చినప్పటికీ చేపట్టిన పనులను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభించిన ప్రతి పనినీ పూర్తి చేశారు. చరిత్రలో ఎన్నడూలేనివిధంగా మండలంలో అభివృద్ధి పనులు ముందుకు కొనసాగాయి. ఏ గ్రామానికి వెళ్లినా, ఏ ఇంటికి వెళ్లినా అభివృద్ధి సంక్షేమంతో పల్లెలు చక్కగా దర్శనమిస్తున్నాయి. పంచాయితీరాజ్, పాడా నిధుల కింద మండలంలో 269 పనులకు సంబంధించి రూ.4.54కోట్లతో పనులు చేపట్టారు. పులివెందుల నియోజకవర్గంలో తొండూరు మండలం చాలా వెనుకబడిన ప్రాంతం. మండలంలో దాదాపు 15గ్రామ పంచాయితీలు, 12 మజరా గ్రామాలున్నాయి. మొత్తం కలిపి 27 పల్లెలున్నాయి. అయితే గతంలో అభివృద్ధి, సంక్షేమం లేక ఇబ్బందులు పడేవి. అయితే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో దశ మారింది. ఏ గ్రామానికి వెళ్లినా సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌లు, పాలసేకరణ కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీలు, అంగన్వాడీ సెంటర్లు దర్శనమిస్తున్నాయి.

రోడ్లకు మహర్దశ



మల్లేల- గంగాదేవిపల్లెకు వేసిన బీటీరోడ్డు

మండలంలోని గ్రామాల్లో ఉన్న లింకు రోడ్లకు మహర్దశ చేకూరింది. మండలంలోని పలు గ్రామాలకు రూ.20కోట్లతో గ్రామాలకు గ్రామాలకు మధ్య లింకురోడ్లకు బీటీ రోడ్లను నిర్మించారు. తొండూరు-కోరవానిపల్లె, తొండూరు-బూచుపల్లె, మల్లేల-గంగాదేవిపల్లె, తొండూరు-అగడూరు, అగడూరు-యాదవవారిపల్లె, పాలూరు-బలిజపల్లె, సంతకొవ్వూరు-ఊడవగండ్ల, గంగనపల్లె-పోతలపల్లెల లింకురోడ్లకు బీటీ రోడ్లను పూర్తి చేసి ఆ గ్రామాలకు మధ్య దూరం తగ్గించారు. అలాగే గ్రామాల నుంచి రైతులు తమ పంట పొలాలకు వెళ్లే రహదారులు సక్రమంగా లేక గతంలో పండిన పంటలను ఇంటికి తెచ్చుకునేందుకు ఇబ్బందులు పడేవారు. అలాంటి నేపథ్యంలో ఈ ప్రభుత్వం ప్రతి పొలానికి కోట్ల రూపాయలను ఖర్చు చేసి మట్టిరోడ్లను ఏర్పాటు చేయడం వల్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆలయాలకు కొత్తశోభ

మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న పురాతన ఆలయాలకు కొత్తశోభ చేకూరింది. మండల కేంద్రమైన తొండూరులో లక్ష్మినరసింహ ఆలయానికి సంబంధించి గాలిగోపురం, కాంపౌండ్ నిర్మాణానికి దాదాపు రూ.60లక్షలు ఖర్చు చేశారు. అలాగే సంతకొవ్వూరులో ఓబులేశ్వరస్వామి ఆలయానికి రూ.45లక్షలతో నూతన ఆలయాన్ని నిర్మించారు. అలాగే భద్రంపల్లెలో గంగమ్మ దేవాలయానికి రూ.75లక్షలు, శ్రీరామాలయానికి రూ.45లక్షలు మంజూరు చేశారు. అలాగే ఇనగలూరు ఆంజనేయస్వామి గుడి రూ.25లక్షలు, పాలూరు సీతారాముల దేవాలయానికి రూ.40లక్షలు, అగడూరు రామస్వామి గుడికి రూ.40లక్షలు, గంగాదేవిపల్లె మొలకల గంగమ్మ దేవాలయానికి రూ.30లక్షలు, ఇనగలూరు దత్తాత్రేయ, వెంకటేశ్వరస్వామి ఆలయానికి రూ.1.30కోట్లు మంజూరు చేశారు. దీంతో ఆలయాలు కొత్త శోభ సంతరించుకున్నాయి.

రెవిన్యూ, హౌసింగ్‌లో ప్రథమ స్థానం

జిల్లాలో తొండూరు మండలం రెవిన్యూ, హౌసింగ్‌లలో ప్రథమ స్థానంలో నిలిచింది. మండలంలో దాదాపు 20వేల ఓటర్లు ఉండగా.. అందులో రెవిన్యూ, హౌసింగ్ ద్వారా దాదాపు 5వేల మంది లబ్ధి పొందారు. భూములు లేని నిరుపేదలను గుర్తించి అర్హులైన 600మందికి 800 ఎకరాలు డీకేటీ పట్టాలిచ్చి ప్రభుత్వం ఆదుకుంది. అలాగే ఫ్రీహోల్డ్ భూముల కింద అంటే 2023 సంవత్సరానికి ముందు డీకేటీ పట్టాలు పొందిన 2397 మంది రైతులకు 5404 ఎకరాలు పట్టాలుగా మార్చి రైతులకు అందించడం జరిగింది. అలాగే చుక్కల భూములకు సంబంధించి 364 మంది రైతులకు 610 ఎకరాలు పట్టాలుగా మార్చి రైతులకు ప్రయోజనం చేకూర్చారు. అలాగే వివిధ కులాలకు సంబంధించి సరీ్వస్ ఇనాం భూములకు సంబంధించి 1370 ఎకరాలకు 721 మంది రైతులకు పట్టాలుగా మార్చి ఈ ప్రభుత్వం రైతులకు మేలు చేకూర్చింది. అలాగే హౌసింగ్‌లో కూడా మండలంలో 18 లే అవుట్‌లకు సంబంధించి జగనన్న కాలనీలలో 535 మంది లబ్ధిదారులకు ఇళ్లను ప్రభుత్వమే నిర్మించి ఇచ్చారు. అలాగే సొంత స్థలాలలో 470 మందికి ఇళ్లు నిర్మించుకుని లబ్ధిపొందారు.

విద్యారంగానికి పెద్ద పీట

జిల్లాలో ఎక్కడాలేని విధంగా విద్యారంగానికి తొండూరు మండలంలో పెద్దపీట వేశారు. దాదాపు మండలంలో రూ.60కోట్లు పైగానే కళాశాలలు, పాఠశాలలకు నిధులు విడుదల చేశారు. ముఖ్యంగా మల్లేల-తొండూరు మధ్యలో పులివెందుల-ముద్దనూరు ప్రధాన రహదారి పక్కన దాదాపు రూ.43కోట్లతో మహాత్మాజ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల ఏర్పాటు చేశారు. పనులన్నీ పూర్తయి ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభం కానున్నాయి. అలాగే నాడు-నేడు కింద తొండూరు జూనియర్ కళాశాలకు, అగడూరు ప్రాథమికోన్నత పాఠశాలకు, మల్లేల ఉన్నత పాఠశాలకు, తొండూరు జడ్పీహెచ్ఎస్ స్కూల్‌కు అదనపు తరగతి గదులను నిర్మించారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థులకు తాగునీరు, డైనింగ్ హాల్స్, స్కూల్ కాంపౌండ్ ప్రహరీ, టాయిలెట్స్ లాంటి ఎన్నో సౌకర్యాలు కల్పించారు.

ఆర్‌బీకేల ద్వారా రైతు సంక్షేమం



రైతు భరోసా కేంద్రం

మండలంలోని గ్రామాలలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం మండల వ్యాప్తంగా రూ.1.60కోట్లతో రైతు భరోసా కేంద్రాలను నిర్మించింది. ఆయా సీజన్‌లలో రైతులకు అవసరమైన, నాణ్యమైన విత్తనాలను, ఎరువులను అందజేసింది. సబ్సిడీ విత్తనాల కోసం రైతులు గతంలో క్యూలో బారులు తీరి గంటలు గంటలు నిలబడే పరిస్థితి లేకుండా చేసింది. ఆర్‌బీకేల ద్వారా ఈ ప్రభుత్వం రైతుల దగ్గరికే విత్తనాలు, ఎరువులు అందజేస్తున్నారు. రైతులు సాగుచేసిన పంటలకు కూడా ఈక్రాప్ నమోదు చేయడంతో పాటు రైతుల పంటల సాగులో మెలకువలు, సూచనలు, సలహాలు ఇచ్చేందుకు రైతు భరోసా కేంద్రాలు ఎంతో మేలు చేశాయి.

చెరువులు, కుంటలకు జలకళ

మండలంలో ఒకప్పుడు సాగునీరే కాదు తాగునీరు కూడా దొరకని కరువు పరిస్థితులలో ప్రజలు కొట్టుమిట్టాడేవారు. అలాంటి తరుణంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పైడిపాలెం నుంచి కృష్ణాజలాలతో మల్లేల చెరువు నింపి ఆ ప్రాంత రైతులకు వ్యవసాయానికి నీటిని సమృద్ధిగా అందించారు. వీటి కోసం దాదాపు రూ.3కోట్లు ఖర్చు చేశారు. అలాగే పైడిపాలెం నుంచి సంతకొవ్వూరు కెనాల్ ద్వారా పాడా నిధులతో భూగర్భజలాలు పెరగడం కోసం గంగనపల్లె, నారేపల్లె గ్రామాలకు రూ.5.56కోట్లు ఖర్చు చేసి నీటిని అందించారు. అలాగే సంతకొవ్వూరు కెనాల్ నుంచి పోతలపల్లెకు 1.7కిలోమీటర్ల కాలువను నిర్మించి సాగు, తాగునీరు కొరత లేకుండా ఆ ప్రాంత రైతులకు అందించడం వల్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే సంతకొవ్వూరు కెనాల్ నుంచి తొండూరుకు పంటకాలువను పూర్తి చేయడం ద్వారా తొండూరు, గంగాదేవిపల్లె, ఊడవగండ్ల గ్రామాలకు సాగునీరు, తాగునీరు కొరత లేకుండా చేయడంతో పాటు వందల ఎకరాల పండ్ల తోటలు, కూరగాయల పంటల సాగుకు నీరందించారు. పైడిపాలెం నుంచి సంతకొవ్వూరు కెనాల్ ద్వారా పెండింగ్ ఉన్న పంట కాలువలకు నీరు లీకేజ్ కాకుండా సిమెంట్ లైనింగ్ వేసి తద్వారా పంటలకు నీటి తడులను అందించారు. అలాగే మొగమూరు వాగుకు ఇరువైపులా దాదాపు రూ.25.73కోట్లతో రివిట్‌మెంట్ కట్టలు నిర్మించడంతో పాటు వాగుకు అడ్డంగా చెక్ డ్యాంలు నిర్మించడం వల్ల వాగు కింద ఉన్నటువంటి చుట్టుపక్కల రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారాయి.



నీటితో నిండుగా ఉన్న గంగనపల్లె చెరువు

ప్రజలకు మేలు జరగాలంటే జగన్ సీఎం కావాలి

పులివెందుల టౌన్ : ప్రజలకు మేలు జరగాలంటే జగన్ సీఎం కావాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన తనయుడు వైఎస్ కిరణ్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, 4వ వార్డు కౌన్సిలర్ కిషోర్‌లతో కలిసి అహోబిలాపురం, గాంధీనగర్, సీయోనుపురం, పురుషోత్తంరెడ్డి కాలనీ, ఫైర్‌స్టేషన్, తదితర ప్రాంతాలలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీకి పోటీ చేస్తున్న వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి, పార్లమెంటుకు పోటీచేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డికి మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి, వేయించి భారీ మెజారీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ చంద్రమౌళి, కౌన్సిలర్లు రంగనాయకులు, అంకాలమ్మ ఆలయ చైర్మెన్ నాగేంద్ర ప్రసాద్, వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డేనియల్, వైఎస్సార్‌సీపీ నాయకులు కడియాల లక్ష్మీనారాయణ, కొమెర హరినాథ్, ప్రశాంత్, సిద్ధయ్య, సంపత్, మధు, హరి, విష్ణు, భరత్, విశ్వమహేశ్, రఘు, రాములు, రాజేష్‌గౌడ్, శేఖర్, నాగరాజు, శేఖర్‌నాయుడు, తోటంశెట్టి హరి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

పులివెందుల టౌన్ : వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ వైఎస్ ప్రమీలమ్మ పేర్కొన్నారు. మంగళవారం 23వ వార్డులోని అంకాలమ్మపేట, మారుతిహాల్ రోడ్డు, తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ ఇన్చార్జ్ చంద్రమౌళి, కౌన్సిలర్లు సుబ్బరత్నమ్మ, జిల్లా మహిళా విభాగపు కార్యదర్శి రాజేశ్వరి, గండి ఆలయ సభ్యురాలు సోమకళావతి, వైఎస్సార్‌సీపీ నాయకులు సోఫాల వీరా, కొంగన పల్లి మురళీ, నిమ్మకాయల రవి, సంపత్, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న వైఎస్ ప్రమీలమ్మ

జగనన్న మనసున్న మారాజు


చక్రాయపేట : ముఖ్యమంత్రి జగనన్న మంచి మనసున్న మారాజు అని మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి పేర్కొన్నారు.మంగళవారం తనయుడు వైఎస్ రాహుల్ రెడ్డితో కలసి ఆయన మండలంలోని చిలేకాంపల్లె గ్రామంలోని మాల పల్లె,మాదిగపల్లె,వడ్డెపల్లె,గడ్డంవారిపల్లె గ్రామంలోని తొట్టికాడపల్లెల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి మనసుతో మనందరి మేలు కోరి పాలన చేసిన జగనన్నతో పాటు అవినాష్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, సర్పంచ్‌లు శోభా సురేష్ రెడ్డి,బాగాదమ్మ ముత్త .య్య, ఎంపీటీసీ వర్ధనా కిరణ్ కుమార్ రెడ్డి,బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రసాదరావు,యూత్ కన్వీనర్ రామాంజనేయ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామాంజులరెడ్డి,సింగిల్ విండో అధ్యక్షుడు శేషారెడ్డి.మాజీ ఎంపీపీ రుక్మాంగధరెడ్డి, నేతలు రాజారెడ్డి,యోగీశ్వరరెడ్డి, శివారెడ్డి,ఆది రెడ్డి,వెంకటసుబ్బారెడ్డి,మోహన్ రెడ్డి,రమణారెడ్డి,బాబురెడ్డి,రామాంజులరెడ్డి,చెన్నారెడ్డి,మాజీ ఎంపీటీసీ నాగరాజు,జనార్ధనరెడ్డి, మధు తోపాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.




ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి



ప్రచారం చేస్తున్న చవ్వా దుష్యంత్‌రెడ్డి



సీయోనుపురంలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ కిరణ్‌కుమార్‌రెడ్డి, తదితరులు



మాలపల్లెలో వైఎస్ కొండారెడ్డి, వైఎస్ రాహుల్ రెడ్డి ప్రచారం

పులివెందుల రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైపే రాష్ట్ర ప్రజలు ఉన్నారని పులివెందుల మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి చవ్వా దుష్యంత్‌రెడ్డి, యువనాయకుడు కౌశిక్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డిపల్లెలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు బలరామిరెడ్డి, అజ్జుగుట్ట భాస్కర్‌రెడ్డిలు వారికి స్వాగతం పలికారు.అనంతరం దుష్యంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ప్రతిపక్ష టీడీపీ నాయకులు ఎన్ని కుట్రలు పన్నినా రాష్ట్ర ప్రజలు వారిని నమ్మేస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ సుబ్బారెడ్డి, పాపయ్య యాదవ్, ఈశ్వర్‌రెడ్డి, రామమల్లేశ్వర్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, ఎర్రబల్లె జగన్, బాలగంగిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఉమేష్, పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ రామమల్లేశ్వర్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు డిష్ వెంకట్‌రెడ్డి, రజాకు, విశ్వనాథు, రఫీ, పుష్పగిరి ఓబుల్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి, శివ, సోము, బాలగంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం

సింహాద్రిపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామని వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకులు గండ్లూరి వీరశివారెడ్డి, ఆయన సోదరుడు గండ్లూరి వీరదినేష్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శివప్రసాద్‌రెడ్డి, అరవిందనాథరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ఎంపీటీసీ జాఫర్, సర్పంచ్ రామ్మోహన్, మండల కో ఆప్షన్ మెంబర్ నజీర్, రాజగోపాల్‌రెడ్డి, బషీర్, ఖాదర్‌వలి, షబ్బీర్, సురేష్, బహుదూర్, విద్యార్థి విభాగపు జిల్లా కార్యదర్శి సోముల చంద్రహాస్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, నీలవర్ధన్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, తేజరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రఘుడు, నైజాం సుబ్బారెడ్డి, హాజీవలీ, ప్రతాప్‌రెడ్డి, బిలాల్, శ్రీనాథ్‌రెడ్డి, ప్రసాద్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

జగన్, అవినాష్ అన్నలను గెలిపించండి





కూరగాయలు అమ్మే మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సోదరి శ్వేతారెడ్డి, తేజ

పులివెందుల రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నలను గెలిపించాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సోదరి శ్వేత, వైఎస్ బంధువు తేజలు ప్రజలకు పిలుపునిచ్చారు. 21వ వార్డు ఎస్‌బీఐ కాలనీ, శ్రీరామహాల్ రోడ్డు, తదితర ప్రాంతాల్లో 21వ వార్డు కౌన్సిలర్ కోడిరమణతో కలిసి మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్వేత, తేజాలు ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని, కడప ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. సివిల్ సప్లయ్స్ డైరెక్టర్ హాల్ గంగాధర్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘ జిల్లా అధ్యక్షుడు కొత్త రవి, వైఎస్సార్‌సీపీ నాయకులు రాయుడు, రెడ్డిప్రదీప్, జగదీష్, కౌన్సిలర్ భార్గవి, రామాంజనమ్మ, మాజీ కౌన్సిలర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి

వేముల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి సోదరి శ్వేతారెడ్డి కోరారు. మండలంలోని మీదిపెంట్లకోట, భూమయ్యగారిపల్లె గ్రామాల్లో మంగళవారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి కుమార్తె మానసతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నిరంగాల్లోనూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా వైఎస్ జగన్ ముందుకు వెళ్తున్నారని, ఆయనకు మీ అండదండలు అందించాలని అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బయపురెడ్డి సతీమణి లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

తొండూరు : త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజారీతో గెలిపించాలని తొండూరు మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని బోడివారిపల్లె, బూచుపల్లె గ్రామాల్లో వైఎస్ మధురెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గురుమోహన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, రమణారెడ్డి, బాలనరసింహారెడ్డిలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరుగబోయే ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బోడివారిపల్లె, బూచుపల్లె వైఎస్సార్‌సీపీ నాయకులు నాగరాజు, బాబురెడ్డి, రామకృష్ణారెడ్డి, ద్వారకనాథరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, చలమారెడ్డి, రాష్ట్ర డైరెక్టర్లు సురేష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, మండల పరిశీలకులు రామమునిరెడ్డి, తాలూకా కార్యదర్శి దశరథ రామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రజనీకాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటరామిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రామనాథరెడ్డి, బాలెరికల్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, విజయానంద రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గంగరాజు, గంగిరెడ్డి, బాలగంగిరెడ్డి పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో ఓటుఅభ్యర్థిస్తున్న వైఎస్ మధురెడ్డి



ప్రచారంలో చేస్తున్న ఈసీ దినేష్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి తదితరులు

పేదల సంక్షేమమే జగన్ ధ్యేయం

వేముల : రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌కు మద్దతు ఇవ్వాలని ప్రముఖ వైద్యుడు ఈసీ దినేష్‌రెడ్డి, ఎన్నికల పరిశీలకుడు గండ్లూరి వీరశివారెడ్డిలు పేర్కొన్నారు. మండలంలోని మీదిపెంట్ల కోట, భూమయ్యగారిపల్లెలో మంగళవారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ వెంకటబయపురెడ్డి, జెడ్పీటీసీ బయపురెడ్డి, మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి, పీసీబీ డైరెక్టర్ మరక శివకష్టారెడ్డిలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల సంక్షేమమే వైఎస్ జగన్ ధ్యేయమని, వారి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, అవి కొనసాగాలంటే మళ్లీ జగన్‌ను సీఎం చేసుకుందామని ఓటర్లను అభ్యర్థించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఎమ్మెల్యేగా, వైఎస్ అవినాష్‌రెడ్డిలను ఎంపీగా ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షులు శివశంకర్‌రెడ్డి, ఎస్‌సీపల్లె సొసైటీ మాజీ అధ్యక్షులు నాగెళ్ల ఈశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ మల్‌రెడ్డి, నాయకులు వెంకటనారాయణ, రాజారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీరామిరెడ్డి, మాజీ సర్పంచ్ రాఘవేంద్రారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.